# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 19 ఫిబ్రవరి 2025 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 8


## అక్రమంగా రేషన్‌బియ్యం రవాణా చేస్తే చర్యలు తప్పవు



2



## మణుగూరు నుంచి..
# బ్లాక్ మార్కెట్‌కు

- భారీగా తరలిపోతున్న రేషన్‌బియ్యం
- అక్రమదారులకు అండగా రైస్‌మిల్లర్స్
- ప్రభుత్వ ఆదాయానికి గండి

**మణుగూరు, ఫిబ్రవరి 18( నినాదం న్యూస్) :** నిరుపేదలకు పట్టే డు అన్నం పెట్టి కడుపు నింపేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో పంపిణీ జరుగుతున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. రేషన్ బియ్యాన్ని రైస్ మిల్లర్లకు తరలించి బియ్యాన్ని కల్తీలు చేస్తూ లారీలు ద్వారా ఇతర రాష్ట్రాలకి అవలీలగా మణుగూరు రైస్ మిల్లర్స్ తరలిస్తున్నారు. దీనిలో భాగంగానే మిగతా2లో

## సీపీఐ వేసిన బస్తీ ఉన్నంతకాలం
# సత్తయ్య గుర్తుండిపోతారు
### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 18 (నినాదం న్యూస్):** సిపిఐ కుత్బుల్లాపూర్ మాజీ మండల కార్యదర్శి గిరి నగర్, జగద్గిరిగుట్ట, గూడెంమెట్,మక్దుం నగర్,లెనిన్ నగర్, రావి నారాయణరెడ్డి నగర్ లాంటి అనేక బస్తీలను నిర్మించిన కామ్రేడ్ సత్తయ్య ఏడవ వర్ధంతిని నేడు గుబురు గుట్టలో ఉన్న వారి స్మారక స్థూపం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ నరసయ్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ యేసు రత్నం, నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ పాల్గొని సత్తయ్య ఆటో యూనియన్ నుంచి మొదలుకొని పొట్లూరు నాగేశ్వరరావు చేత సిపిఐ పార్టీ నాయకత్వం 1970 లో ఆ కామ్రేడ్ సత్తయ్య సిపిఐ పిలుపునిచ్చిన భూ పోరాటం కార్యక్రమానికి నాయకత్వం వహించి వేలాది ఎకరాలను పేద ప్రజలకు పంచిన చరిత్ర కామ్రేడ్ సత్తయ్య కే దక్కుతుందన్నారు. కామ్రేడ్ సత్తయ్య, మిగతా2లో

## ఎస్సీ, ఎస్టీల మీద నేరాలకు పాల్పడితే
# కఠినచర్యలు

- సీపీ సుధీర్ బాబు
- నిష్పాక్షిక విచారణతో నేరస్తులకు కఠినశిక్షలు
- పాత కక్షలతో ఒక వ్యక్తిని చంపిన కేసులో 17 మంది నిందితులకు జీవితఖైదు..





**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి18(నినాదం న్యూస్):** రాచకొండ కమిషనరేట్ పరిరిధి అడ్డగూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అజీంపేట గ్రామంలో పాత కక్షలతో ఒక వ్యక్తిని చంపిన సంఘటన సీఆర్ నెంబర్ 76/2017 కేసులో 17 మంది నిందితులకు నల్గొండలోని ఎస్సీ ఎస్టీ స్పెషల్ సెషన్స్ కోర్టు మంగళవారం జీవిత ఖైదు శిక్ష విధించడం జరిగింది. కొందరు ఆవేశపరుల కుల అహంకారం, పాత కక్షలు, తాత్కాలిక ఉద్రేకం అన్నీ కలిసి ఒక వ్యక్తి మరణానికి కారణమైన సంఘటన అడ్డగూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అజీంపేట గ్రామంలో 2017 సంవత్సరంలో జరిగింది. ఈ కేసులో వివరాలను పరిశీలిస్తే ఈ సంఘటనలో మృతుడు బట్ట లింగయ్య గతంలో అదే గ్రామానికి చెందిన యాదవ సామాజిక వర్గానికి చెందిన ఒక వ్యక్తి మరణానికి కారణమయ్యి బెయిలు మీద బయటకు రావడం జరిగింది. ఆ పగను మనసులో ఉంచుకున్న అతని కుటుంబ సభ్యులు తోటి కులస్తులు దసరా పండుగ సందర్భంగా జరిగే ఉత్సవాల్లో మృతుడు బట్ట లింగయ్య కుటుంబంతో సహా పాల్గొనడానికి వెళ్తున్న క్రమంలో గతంలో తన వల్ల చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులకు ఎదురుకాగా వారు క్షణికావేశంతో ఉద్రేకానికి లోనై, దుర్భాషలాడుతూ విచక్షణ రహితంగా, సామూహికంగా భౌతిక దాడికి పాల్పడడం మూలంగా తీవ్ర గాయాల పాలై మృతి చెందడం జరిగింది. ఈ ఉద్రిక్త ఘటన గురించిన సమాచారం అందిన తక్షణమే రంగంలోకి దిగిన అడ్డగూడూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు యు/ఎస్ ,147, 302, 323 504 ఆర్/ డబ్ల్యు 149 &109 ఐపీసీ సెక్షన్ 3(1)(ఐ)(ఎస్),3(2)(డబ్ల్యూ ఏ) ఎస్సీ ఎస్టీ చట్టం, అడ్డగూడూరు స్టేషన్ SC No 45/2018 ప్రకారం కేసు మిగతా2లో



## అక్రమంగా రేషన్‌బియ్యం రవాణా చేస్తే చర్యలు తప్పవు

**• ముల్కనూర్ ఎస్సై సాయిబాబు**

**భీమదేవరపల్లి, ఫిబ్రవరి18 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర క్రాస్ రోడ్డు,సమ్మక్క గుట్టవద్ద ముల్కనూర్ పోలీసులు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్నారు. మంగళవారం వెహికిల్ చెకింగ్ చేస్తుండగా బొలెరో వాహనంలో రేషన్ బియ్యం గుర్తించారు. కస్తూరి శివప్రసాద్ వద్ద నుంచి 10 క్వింటాల బియ్యం, బొలెరో వాహనాన్ని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సాయి బాబు తెలిపారు. రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

## సీపీఐ వేసిన బస్తీ ఉన్నంతకాలం సత్తయ్య గుర్తుండిపోతారు

**(మొదటిపేజీ తరువాయి..)**

కామ్రేడ్ నాగయ్యలు కలిసి ఎన్నో బస్తీలు నిర్మించారని వారి నిస్వార్థ పోరాట ఫలితమే నేడు వేలాదిమంది ఇక్కడ నివసించడానికి కారణమైందన్నారు. ప్రతిఒక్కరూ వారు చేసిన సేవలను ప్రజలకు తెలియజేసి వారిని ప్రజల్లో చిరస్థాయిగా నిలబెట్టడానికి ప్రయత్నం చేయాలని కార్యకర్తలను కోరారు. కామ్రేడ్ నాగయ్య, కామ్రేడ్ సత్తయ్యలు అనేక పోరాటాలు చేసి ఎన్నో ఎకరాలు పంచినప్పటికీ వారి సొంతానికి ఎదగలేదని పేర్కొన్నారు. సిపిఐ పార్టీ ఇచ్చిన స్ఫూర్తి అని, ఆస్ఫూర్తితోనే నేటి కార్యకర్తలు పనిచేయాలని డబ్బు, పదవి ఇవేవీ శాశ్వతం కాదని ప్రజలకు చేసే సేవనే శాశ్వతం అని గుర్తుపెట్టుకుని రాజకీయాలు చేయాలని సూచించారు. వారి సహచరులు బాల్ నర్సయ్య, నరసయ్య చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు హరినాథ్, మండల సహాయ కార్యదర్శి దుర్గయ్య, డి హెచ్ పి ఎస్ నాయకులు రాములు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి యాకూబ్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, మల్లేష్, శ్రీ మల్లయ్య, ఖాదర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవాలి

**భూపాలపల్లి, ఫిబ్రవరి 18 (నినాదం న్యూస్):**



జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో మార్చి 08 న నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసులు పరిష్కరించబడతాయని డిప్యూటీ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ కంప అక్షయ, జి. ప్రియాంక తెలిపారు. చెల్పూర్ చౌరస్తాలో మంగళవారం ప్రజలకు న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మొబైల్ వ్యాన్లో చౌరస్తాకు చేరుకున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ బృందం చిరు వ్యాపారులకు, వాహనదారులకు అవగాహన కల్పించారు. ఆర్థికంగా వెనకబడిన, నిమ్న కులాల వారికీ, మహిళలకు, వయో వృద్ధులకు ఉచిత న్యాయ సహాయం అందించడమే జిల్లా న్యాయసేవాధికార సంస్థ యొక్క లక్ష్మని వారు తెలిపారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మణుగూరు నుంచి బ్లాక్ మార్కెట్‌కు..



**(మొదటిపేజీ తరువాయి..)**

ఒక ప్రముఖ రైస్ మిల్లర్స్ నుంచి భారీ కంటైనర్ ద్వారా ,చౌకు దుకాణాలకు తరలించిన రేషన్ బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు తరలించడం మణుగూరులో పెద్ద చర్చిని అంశంగా మారింది. పేదల కి కేటాయించిన బియ్యాన్ని పేదలకు పంపిణీ చేయకుండా రేషన్ డీలర్స్ ఏకంగా రైస్ మిల్లర్స్ తో చేతులు కలిపి మిల్లులకు బియ్యాన్ని తరలించి అక్కడ కల్తీ మాఫియా చేసి అక్కడి నుంచి పెద్దపెద్ద లారీలు ద్వారాఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తులో మాఫీ జరుగుతున్న సంబంధిత శాఖ అధికారులు మటుకు తమకు ఏమీ పట్టినట్టు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైస్ మిల్లర్స్ భారీ అక్రమాలకు పాల్పడే వ్యక్తుల వివరాలను కూడా సేకరించటంలో సంబంధిత శాఖ పూర్తిగా వైఫల్యం చెందినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మణుగూరు నుంచి రైస్ మిల్లర్స్ ద్వారా రాత్రి వేళల్లో రేషన్ బియ్యాన్ని తరలించడం చాలా సిగ్గుచేటు అని ప్రజల ఆరోపిస్తున్నారు. పేదల ను ఆదుకునేందుకు పట్టెడన్నం పెట్టేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లు వెచ్చించి రేషన్ షాపుల ద్వారా బియ్యాన్ని పంపిణీ చేయమని ఆదేశాలు ఉండగా. షాపుల్లో ఎప్పుడు మూసివేసి ఉంచటం వినియోగదారుల్లో తీవ్ర నైరాస్యం పెరిగిపోయింది. రేషన్ షాప్ డీలర్స్ ఇదే అణువుగా భావించి ఈ బియ్యాన్ని రైస్ మిల్లర్స్ కు తరలించి అక్కడ పెద్ద మాఫియాని తయారుచేసి లారీల ద్వారా ఇతర రాష్ట్రాలకు తరలించడం అలవాటుగా మారిపోయింది. రేషన్ షాప్ కి వెళ్లి పేదవాడు బియ్యం ఇవ్వమని అడిగితే ఎప్పుడు చూసినా రేషన్ షాపులు తాళాలే వేసి ఉంటున్నాయని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే రేషన్ షాప్ డీలర్స్ మీ దిక్కున చోట చెప్పుకోండి అని వినియోగదారులనే బుకాయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నెల నెల రేషన్ షాపులకి బియ్యం నిలువలు ఎంత వస్తున్నాయో ఎంత పంపిణీ చేస్తున్నారో సంబంధిత అధికారులకు కాగితాలపై కాకి లెక్కలు చూపిస్తున్నారు తప్ప, వాస్తవ పరిస్థితుల్లో బియ్యం పంపిణీ జరగటం లేదని మెజార్టీ ప్రజలు ఆరోపిస్తున్నారు. రేషన్ షాపు డీలర్స్ ద్వారా రైస్ మిల్లర్స్ క్వింటాల్ బియ్యాన్ని వెయ్యి రూపాయలకి కొనుగోలు చేసి ఆ బియ్యాన్ని పాలిష్ పట్టి క్వింటాల్ బియ్యం 6000 నుంచి 5000 రూపాయలకు బ్లాక్ మార్కెట్లో అమ్మ చూపుతున్నట్లు ఆరోపణ వినిపిస్తున్నాయి. ఇటీవల మార్కెట్లో ధాన్యం ధరలు భారీగా పెరగడంతో రేషన్ షాపులకు వచ్చే బియ్యం ధరలు కూడా బ్లాక్ మార్కెట్లో కల్తీలు చేస్తూ ఏ వన్ బియంగా చలామణి చేస్తున్నట్లు ఆరోపణ వినిపిస్తున్నాయి. రేషన్ షాప్ బియ్యం మాఫియా తో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడటమే కాకుండా? కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం కూడా నీరు గారి పోతుంది. అర్ధరాత్రి సమయంలో రైస్ మిల్లర్స్ నుంచి లారీల ద్వారా పెద్ద ఎత్తులో రేషన్ బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు తరలిస్తుంటే రాష్ట్ర సరిహద్దుల చెక్పోస్ట్ లో కూడా మాఫియా అదే హవా నడిపిస్తూ ఎటువంటి అడ్డంకులు లేకుండా ఇతర రాష్ట్రాలకి అవలీలగా సరఫరా చేయడం జరుగుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పేదల కొరకు కేటాయించిన రేషన్ బియ్యాన్ని పేదలకు పంపిణీ చేస్తూ రైస్ మిల్లర్స్ అక్రమాఫియా పై ఉక్కు పాదం మోపాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎస్సీ, ఎస్టీల మీద నేరాలకు పాల్పడితే కఠినచర్యలు

**(మొదటిపేజీ తరువాయి..)**



నమోదు చేసిన అనంతరం ఉన్నతాధికారుల పర్యవేక్షణలో కేసు విచారణ ప్రారంభం అయింది. ప్రస్తుతం ఖమ్మం జిల్లా ఇంటెలిజెన్స్ అదనపు ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న శ్రీ ఎస్.రమేష్ గారు అప్పుడు ఎసిపి హోదాలో ఈ కేసు విచారణను నిష్పక్షపాతంగా వేగవంతంగా నిర్వర్తించి, పక్కా సాక్ష్యాధారాలను సేకరించి కోర్టు ముందు ఉంచడం జరిగింది. ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి అఖిల గారు వాదనలు వినిపించారు. సాక్ష్యాదారాల పరిశీలన అనంతరం నల్గొండలోని ఎస్సీ ఎస్టీ స్పెషల్ సెషన్స్ కోర్టు ఈ కేసులో 17 మంది నిందితులు ఒక్కొక్కరికి జీవిత ఖైదు శిక్ష మరియు రూ.6000/- జరిమానా విధించింది తాత్కాలిక ఆవేశాలకు లోనై ఎవరూ చట్టాన్ని చేతిలోకి తీసుకోకూడదు అని ఈ సందర్భంగా సీపీ సుధీర్ బాబు అన్నారు. తాత్కాలిక ఆవేశంలో విచక్షణను మరిచి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడేవారు తగిన శిక్షను అనుభవించాల్సి వస్తుందని, తమ చక్కటి భవిష్యత్తును కోల్పోయి జైలు జీవితం గడపాల్సి వస్తుందని సుధీర్ బాబు పేర్కొన్నారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ వ్యక్తులు తాత్కాలిక ఆవేశాలకు లోనుకాకూడదని, కులతత్వాన్ని విడనాడాలని, చట్టాన్ని చేతిలోకి తీసుకోకూడదని సూచించారు. ఎస్సీ ఎస్టీ చట్టాన్ని పూర్తిస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడానికి రాచకొండ పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారని, నేరస్తులకు చట్ట ప్రకారం శిక్షలు విధించేలా చేస్తున్నామని, బాధితులకు తగిన న్యాయం అందించడానికి నిష్పాక్షిక మరియు వేగవంత విచారణ విధానాలను అనుసరిస్తున్నామని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. రాచకొండ పరిధిలో అన్ని రకాల నేరాలు అదుపుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ చట్టం అమలుకు మరియు మహిళల పట్ల జరిగే నేరాల అదుపుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కేసులో శిక్ష విధించబడ్డ నిందితులు: ఏ1)పండుగ రామస్వామి తండ్రి రాజముల్లు వయస్సు21, వృత్తి విద్యార్థి, కులం యాదవ్, ఏ2)పండుగ సాయిలు తండ్రి రామస్వామి, వయస్సు: 40 సం,, కులం: యాదవ్, వృత్తి: వ్యవసాయం రాములు, 5 సం,: పాండుగ రాములు, 5 సం, కులం: యాదవ్ ఏ4)పండుగ మల్లేష్ తండ్రి చిన్న రాములు వయస్సు 25 సం, కులం: యాదవ్ వృత్తి విద్యార్థి, ఏ5) బండగొర్ల వలరాజు తండ్రి రామచంద్ర, వయస్సు35 సం,, కులం:యాదవ్, వృత్తి వ్యవసాయం, ఏ6) పండుగ యాదయ్య తండ్రి వీరమల్లు, వయస్సు: 42 సం, వృత్తి వ్యవసాయం, కులం: యాదవ్, ఏ7)జక్కుల రమేష్ తండ్రి బిక్షం, వయస్సు:25 సం,, కులం:యాదవ్, వృత్తి:విద్యార్థి, ఏ9) విద్యార్థి, ఏ11) పండుగ నర్సాయిష్ తండ్రి రామస్వామి, వయస్సు 50 సం, కులం యాదవ్, వృత్తి వ్యవసాయం, ఏ12) పండుగ సత్యనారాయణ తండ్రి పిత్చియా, వయస్సు30 సం, కులం: యాదవ్ వృత్తి వ్యవసాయం, ఏ13) బండగొర్ల నాగమ్మ తండ్రి వర్రాజు, వయస్సు 30 ఏళ్ల కులం. యాదవ్ వృత్తి వ్యవసాయం, ఏ14) పండుగ శ్రీను ఓపెద్ద పిచ్చయ్య, వయస్సు: 30 సం, కులం: యాదవ్, వృత్తి వ్యవసాయం, ఏ15) పనగ మల్లయ్య తండ్రి పెద్ద పిచ్చయ్య వయస్సు: 40 సం,, కులం: యాదవ్, వృత్తి: వ్యవసాయం, ఏ16) పండుగ లింగయ్య తండ్రి పెద్ద పిచ్చయ్య, వయస్సు: 35 సం,, కులం: యాదవ్, వృత్తి వ్యవసాయం, ఏ17) జక్కుల లచ్చయ్య, తండ్రి బక్కయ్య, వయస్సు 38 సం,, కులం యాదవ్, వృత్తి వ్యవసాయం ఏ 18) పిలబోయిన లింగయ్య తండ్రి ఐలయ్య, వయస్సు: 40 సం కులం:యాదవ్, వృత్తి సర్పంచ్ అజీంపేట (గ్రామం, అడ్డగూడూరు, ఎ8) జక్కుల.బిక్షమయ్య తండ్రి బక్కయ్య, వయస్సు: 45 సం, ఈ కేసు విచారణలో ఉండగా మరణించడం జరిగింది..

# వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా చూడాలి

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**



**ములుగు ప్రతినిధి, (నినాదం):** వేసవిలో నీటి సమస్యతలెత్తకుండా సమగ్ర కార్యచరణ, ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని డా బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో వేసవిలో త్రాగునీరు, విద్యుత్ సమస్యలు రాకుండా చేపట్టాల్సిన చర్యలు, యాసంగిలో సాగునీరు, రైతు భరోసా, సంక్షేమ వసతి గృహాలు తనిఖీ ప్రజాపాలన కుటుంబ సర్వే దరకాస్తులు ఆన్లైన్ తదితర అంశాలపై ఆయా శాఖల ముఖ్య కార్యదర్శులతో కలిపి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వచ్చే వేసవికాలంలో త్రాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బంది రాకుండా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. మంచినీటి పైపులైన్స్ లీకేజీ లు లేకుండా అరికట్టాలని అన్నారు. ఆర్ డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని అన్నారు. మంచినీటి కొరత వచ్చిన గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని తెలిపారు. యాసంగి పంటలకు సాగునీటి సమస్య రాకుండా ప్రాజెక్టులు, చెరువులల్లో నీటి లభ్యతను పరిశీలించాలని తెలిపారు. నిరంతరం తనికీలు నిర్వహిస్తూ అక్రమ నీటి వాడకాన్ని,నీటి వృధాను అరికట్టాలని స్పష్టం చేశారు. అలాగే యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీటికి, విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన సేవలు అందించాలని తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని సొసైటీల్లో యూరియా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. క్రమం తప్పక వ్యవసాయ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. మంచినీటి కొరత వచ్చిన గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని, స్థానిక వనరులను గుర్తించాలని తెలిపారు. లీకేజీ లు అరికట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, ఈఈ పిఆర్, డిసిఎస్ఓ, డిఏఓ, డిఈ ఎలక్ట్రిసిటీ, తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ వైఫల్యాలు ప్రశ్నించకూడదనే


# జైల్లో పెడుతున్నారు

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్**

**మహాదేవపూర్ ఫిబ్రవరి 18, ( నినాదం న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించ కూడదనే ఉద్దేశంతోనే బిఆర్ఎస్ పార్టీ నాయకులను భయపెడుతూ జైల్లో పెడుతున్నారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాలేశ్వరం మాజీ సర్పంచ్ భర్త మోహన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పవన్ లను పరకాల సబ్ జైలు లో పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అమలు చేసే వరకు కచ్చితంగా రేవంత్ రెడ్డి సర్కార్ ను ప్రశ్నిస్తూనే ఉంటామని ఎంతమందిని జైలు లో పెట్టిన భయపడే ప్రసక్తే లేద ని అన్నారు.ఆయన వెంట మహాదేవపూర్ మండల పార్టీ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు, యూత్ అధ్యక్షుడు అలీమ్ ఖాన్, ఆన్కారి ప్రకాష్, మేసినేని రవీందర్ రావు, రామారావు, లక్ష్మణ్ రావు, సునీల్ తదితరులు ఉన్నారు.




# ఎండాకాలం జరభద్రం



**- భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్**

**మహేశ్వరం, ఫిబ్రవరి 18 నినాదం న్యూస్) :** వేసవికాలం మొదలవ్వడంతోనే ఎండలు దంచి కొడుతున్నాయని భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్ అన్నారు మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మార్చి రెండో వారానికే నిప్పులు చిమ్ముతున్న భానుడితో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఫిబ్రవరి నెలాఖరు వరకు కూడా కనిష్ఠ స్థాయిలోనే నమోదైన ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. రోజు రోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు మండుతున్న ఎండలతో తల్లడిలుతున్న జనాలు జాగ్రత్తలు ముఖ్యం అంటున్న వైద్యులు వేసవికాలం మొదలవ్వడంతోనే ఎండలు దంచికొడుతున్నాయి. మార్చి రెండో వారానికే నిప్పులు చిమ్ముతున్న భానుడితో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఫిబ్రవరి నెలాఖరు వరకు కూడా కనిష్ఠ స్థాయిలోనే నమోదైన ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. మార్చి నెల ప్రారంభం నుంచి కనిష్ఠ ఉష్ణోగ్రతలు 20 నుంచి 25 డిగ్రీల వరకు నమోదయ్యాయి. పెరిగిన ఎండ తీవ్రతతో ప్రజలంతా ఉపశమన చర్యలపై దృష్టి సారించారు. ఉదయం తొమ్మిది గంటలు దాటిందంటే ప్రజలు ఇండ్ల నుంచి బయటకు వెళ్లేందుకు జంకుతున్నారు. సాయంత్రం సమయంలో తమ తమ పనులను పూర్తి చేసుకుంటున్నారు. వేసవి తీవ్రత పెరుగుతున్నందున తప్పనిసరిగా ఇండ్ల నుంచి బయటికి వచ్చేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వెళ్లాల్సి వస్తే గొడుగులు, టోపీలు, స్కార్ఫ్‌లను తలపై ధరించాలని పేర్కొంటున్నారు. మార్చి నెలలోనే ఈ విధంగా ఉం టే రానున్న ఏప్రిల్, మే నెలల్లో ఎండల తీవ్రత ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ఎండవేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు నీటిశాతం ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను తీసుకో వాలని వైద్యులు సూచిస్తున్నారు. ఎండలో ఎక్కువగా తిరిగినప్పుడు కొబ్బరిబొండం, నిమ్మరసం, చెరుకురసం, పండ్లు తీసుకోవడంతోపాటు ఓఆర్ఎస్‌ను వాటర్‌లో కలుపుకొని తాగితే మంచిదని, అదేవిధంగా హైదరాబాద్ జిల్లాలో విద్యుత్ వాడకం కూడా క్రమంగా పెరుగుతున్నది. ఎండవేడిమి పెరుగుతున్నా కొద్దీ గృహ అవసరాలకు కరెంట్ వినియో గం అమాంతం అధికమవుతున్నది. ఫ్యాన్లు, ఫ్రిజ్‌లు, ఏసీలు ఇలా రకరకాలుగా వేడిమి నుంచి ఉపశమనానికి ప్రజలంతా సిద్ధం కావడంతో విద్యుత్ డిమాండ్ పెరుగుతుందన్నారు.

**ఎండలో కండ్లు జరభద్రం..**

ఎండలో ఎక్కువగా తిరిగితే కండ్లకు అలసట వస్తుంది. కండ్ల చుట్టూ నల్లచారలు ఏర్పడుతాయి. అతినీలలోహిత కిరణాల నుంచి రక్షణకు కండ్లజోళ్లను ధరించాలి. తరచూ చల్లని నీటితో కండ్లను శుభ్రం చేసుకుంటూ ఉండాలి. వేడి గాలికి కూడా కండ్ల జోళ్లు రక్షణగా పనిచేస్తాయి.

**కేశాల రక్షణకు..**

సూర్యకిరణాలు జుట్టుపై తీవ్ర ప్రభావం చూపుతాయి. వాటివల్ల జుట్టు పేలవంగా తయారయ్యే ప్రమాదముంది. బయటికి వెళ్లేటప్పుడు స్కార్ఫ్ కట్టుకోవాలి. చల్లటి నీటితో సాన్నం చేయాలి. వేసవిలో జుట్టుకు రోజుకు రెండుసార్లు నూనె రాయాలి. ఎండకు చెమట అధిక వచ్చే అవకాశముందున్నందున వెంట్రుకలను కాపాడుకోవడం కోసం జాగ్రత్తలు పాటించాలి.

**మధ్యాహ్నం సమయంలో..**

పిల్లలు ఎండను తట్టుకోలేరు. వేసవిలో తల్లిదండ్రులే వారికి గొడుగులా రక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. సమయంలో ఆడుకునేందుకు అనుమతించొద్దు క్రీడలు ఆడేందుకు సాయంత్రం సమయాల్లో పంపించాలి ఫుడ్ తినకుండా చర్యలు తీసుకోవాలి ఎక్కువగా నీరు, పండ్ల రసాలు, మజ్జిగ, అంబలి తాగిస్తూ ఉండాలి.

**చర్మాన్ని కాపాడుకోవాలి**

ఎండాకాలంలో చర్మ సంబంధ వ్యాధులు ఎక్కువగా వస్తాయి. అందువల్ల నిర్లక్ష్యం చేయొద్దు. అత్యవసర పరిస్థితుల్లో ఎండలో బయటికి వెళ్లాల్సి వస్తే గొడుగు లేదా టోపీని తీసుకెళ్లాలి. సాధ్యమైనంత వరకు ప్రయాణాలను సాయంత్రానికి వాయి దా వేసుకోవాలి. ఆభరణాలు ధరించే వారికి మెడచుట్టూ చెమట కారణంగా అలర్జీ వచ్చే అవకాశం ఉన్నందున.. ఎండాకాలంలో ఆభరణాలను ధరించకపోవడమే మంచిది. శరీరాన్ని పరిశుభ్రంగా ఉం చుకోవాలి. ప్రతిరోజూ రెండుసార్లు స్నానం చేయా లి. ఉతికిన బట్టలనే ధరించాలి. కాచి, వడబోసిన నీటిని తాగాలి. వేసవిలో క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.

**వేసవిలో ఆహారం..**

పోషక విలువలు ఉన్న ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు అధికంగా తీసుకోవాలి. మద్యం, కాఫీ, టీ, ధూమపానానికి దూరంగా ఉండాలి. మసాలాలు తగ్గించాలి. కొవ్వు పదార్థాలకు దూరంగా ఉండాలి. చికెన్, మటన్ వంటి వాటిని వేసవిలో తినకపోవడమే మంచిదన్నారు.

**తరచూ నీటిని తీసుకోవాలి**

ఎండల తీవ్రత పెరుగుతుండటంతో ఉపశమనం పొందేందుకు ప్రజలు తరచూ నీటిని తీసుకోవాలి. సాధ్యమైనంత వరకు ఎండలో తిరగొద్దు. అత్యవసర పరిస్థితుల్లో వెళ్లాల్సి వస్తే గొడుగు లేదా టోపీలను ధరించాలి. ఎండలో బయటకెళ్తే కొబ్బరిబొండం, పండ్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను నీటిలో కలిపి తీసుకోవాలి.

# దేశంలో అసమర్థ ఎంపీల లిస్టులో బండి సంజయ్‌ది అగ్రస్థానం

- సీఎం రేవంత్ రెడ్డి భజన చేయక పోతే బండికి పూట గడవదు
- వెన్నుపోటు, కుట్రలు, కుతంత్రాలకు కేరాఫ్ బీజేపీ
- అబద్ధాలతో రాష్ట్ర ప్రభుత్వంపై విష ప్రచారానికి దిగడమే బండి సంజయ్ పని
- కేంద్ర మంత్రి బండి సంజయ్ పై సంచలన వ్యాఖ్యలు చేసిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, ఫిబ్రవరి 18(నినాదం న్యూస్) :** కూట్లో రాయి తీయనోడు ఏట్లో రాయితీసినట్టుగా కేంద్రమంత్రి బండి సంజయ్ తీరు ఉందని, ఓటేసిన కరీంనగర్ ప్రజలకు ఏమి చేయని బండి సంజయ్ కాంగ్రెస్ పార్టీని ఏమోహం పెట్టుకొని విమర్శిస్తాడని, నిత్యం వార్తల్లో నిలవడం కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్, ప్రతిరోజు రాష్ట్ర ప్రభుత్వాన్ని తిట్టడం, సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడం, మంత్రులపై ఆరోపణలు చేయడం, ఎమ్మెల్యేలను టార్గెట్ చేయకుంటే రోజు పూట గడవని పరిస్థితిగా మారిపోయిందని కూడా చైర్మన్ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు. నగరంలోని సిటీ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేందర్ రెడ్డి కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో బండి సంజయ్ వందలాది మందిని బ్లాక్మెయిల్ చేసి ఎమ్మెల్యే టికెట్లు ఇప్పిస్తానని జబర్దస్తీ గా కొందరిని టార్గెట్ చేసి డబ్బులు దండుకోవడం వల్లనే బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి ఊడిపోయిందని బిజెపి పార్టీలో జరిగిన ప్రచారం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. వెన్నుపోటు కుట్రలకు కుతంత్రాలకు కేరాఫ్ అడ్రస్ బిజెపి పార్టీ అని నాడు బ్రిటిష్ వారి అడుగులకు మడుగుల అదే పాలసీని అనుసరిస్తూ దేశంలో కులాల పేరుతో మతాల పేరుతో ప్రజల మధ్య వైశామ్యాలను రగిలించి విభజన రాజకీయాలకు పాల్పడుతున్న బిజెపిని రాష్ట్ర ప్రజలు బహిష్కరించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు 8 మంది బిజెపి ఎమ్మెల్యేలు ఉండగా వారిలో ఏ ఒక్కరికి ఒకరిపై ఒకరికి భరోసా లేదని వారి మధ్య సఖ్యత కోల్పోయినట్టు కనిపిస్తుందని ఎద్దేవా చేశారు. కేవలం ఉనికి కోసమే బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వంపై గోబెల్స్ విషయ ప్రచారానికి తెగబడుతున్నాడని దుయ్యబెట్టారు. నైతికతలేని వ్యక్తి కాంగ్రెస్ పార్టీ ఎంపీలను ఎమ్మెల్యేలను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దేశంలోని అసమర్థ ఎంపీలలో బండి సంజయ్ అగ్రస్థానంలో నిలబడి రికార్డు సృష్టించబోతున్నాడని ఎద్దేవా చేశారు. నాడు కెసిఆర్ తెలంగాణను అప్పులపాలు చేస్తే నేడు రాష్ట్రంపై నరేంద్ర మోడీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు రావాల్సిన నిధులను ఇవ్వకుండా ఏ ముఖం పెట్టుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి ఓట్లు అడుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసి దేశంలో లక్షలాది మంది ఉద్యోగాలను తొలగించి నేడు పట్టభద్రులను ఓట్లు అడగడం బిజెపి పార్టీకి తగదన్నారు కేవలం ముస్లిం మైనారిటీల మీద ఏదో ఒకటి మాట్లాడి శాంతి సామరస్యాలతో ఉన్నటువంటి తెలంగాణలో మత వైశాల్యాలను రగిలించి ప్రజల మధ్య చిచ్చు పెట్టి తన రాజకీయ పబ్బం గడుపుకోవాలని బండి సంజయ్ నిత్యం వార్తల్లో ఉండేందుకు అనవసరమైన వ్యాఖ్యలకు తెర లేపుతున్నాడని ఆరోపించారు. ముస్లిం మైనారిటీల మీద విమర్శలు మాని మెజార్టీగా నిన్ను గెలిపించిన సమాజానికి నువ్వు ఏ విధమైనటువంటి న్యాయం చేశావు చెప్పాలని డిమాండ్ చేశారు. నాడు నీ పార్లమెంటరీ ఆఫీసులో దొంగ దీక్ష చేసి ప్రజలకు ఎటువంటి ఆటంకం లేకపోయినా దీక్ష మొదలుపెట్టిన 8 గంటలకే ఆకాశం వుడి పద్దట్లు గ్యాస్ కట్టర్లతో హంగామా చేయించుకున్న అంశం పరిశీలిస్తే మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు నీకున్న మ్యాచ్ ఫిక్సింగ్ బయటపడిందని అన్నారు సర్వే సంస్థలు స్పష్టంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మొదటి ప్రాధాన్యతగా ఓటు వేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలవబోతున్నాడని చెబుతున్నాయని ఈ అంశాన్ని పసిగట్టిన బండి సంజయ్ తన తొండి ప్రయత్నాలతో కాంగ్రెస్ పార్టీపై ముస్లిం మైనార్టీలపై అనవసరమైన విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని విమర్శించారు రాబోయే 20 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉండి పరిపాలిస్తుందన్నారు. ఈ సమావేశం లో తాజుద్దీన్, శ్రవణ్ నాయక్,కుర్ర పోచయ్య,జి డి రమేష్,దన్న సింగ్,అర్ష మల్లేశం, భూమా గౌడ్, గంట శ్రీనివాస్,దండి రవి,అస్తపురం రమేష్,నగేష్ ముదిరాజ్,మసుమ్ ఖాన్,మెరాజ్,సిరాజ్,ఖలీల్, బషీర్, రాజకుమార్, సుదర్శన్,ఊరడి లత, ముల్కల కవిత,అస్తపురం తిరుమల,షబానా మహమ్మద్,మంజుల తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అమలు చేస్తున్న ఆహార మెనూను సక్రమంగా అందించాలి

**- ప్రభుత్వ పాఠశాలల్లో భోజన సౌకర్యాలు మెరుగుపరచాలి**

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి, ఫిబ్రవరి 18 (నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహ సంక్షేమ గృహాలు, అంగన్ వాడి కేంద్రాలలో అల్పాహారం, భోజన సౌకర్యాలు అమలును మరింత మెరుగు పరచేందుకుమండల ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని మండల ప్రత్యేక అధికారులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. మంగళవారం మండల ప్రత్యేక అధికారులతో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, అంగన్ వాడి కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, సంక్షేమ వసతి గృహాల్లో అల్పాహారం, భోజన సౌకర్యాలు, విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేయు అంశాలపై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం నుండి అన్ని మండలాల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాల్లో భోజన నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆదేశించారు. ఇదొక నిరంతర ప్రక్రియగా జరగాలని సూచించారు. ఆహార పదార్థాల శుభ్రత, పోషక విలువలు, వంటగదుల నిర్వహణ, భోజన పరిమాణం, మెనూ అమలు తదితర అంశాలను గమనించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ చర్యల ద్వారా విద్యార్థులకు అధిక పోషక విలువలున్న ఉత్తమమైన భోజనం అందించాలనే ఉద్దేశ్యమని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులను పాఠశాలలు మరియు సంక్షేమ వసతి గృహాలను సందర్శించి, అందుతున్న సౌకర్యాలను సమీక్షించాలని ఆదేశించారు. విద్యార్థులకు అందుతున్న మెను, సౌకర్యాల తనిఖీ చేయాలని, తగినన్ని వసతులు కల్పించబడుతున్నాయా అనే విషయాన్ని పరిశీలించాలని సూచించారు. అలాగే టీచింగ్ సిబ్బంది సమయ పాలనను క్షుణ్ణంగా పరిశీలించి, పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గులాం అహ్మద్‌పై సోషల్ మీడియాలో విషప్రచారం

- ఖాజా మిన్హాజోద్దీన్, అలీముల్లా ఖురేషి తమపై దౌర్జన్యం చేస్తేనే ఎంపీ అసదుద్దీన్ ఒవైసీనీ కలిశాం
- గుండాగిరికి వ్యతిరేకంగా, బాధితులకు మద్దతుగా మాత్రమే గులాం అహ్మద్ అండగా నిలిచారు




**కరీంనగర్, ఫిబ్రవరి18 (నినాదం న్యూస్) :** నగరంలోని హుదా హైస్కూల్ పై దౌర్జన్యానికి దిగిన ఖాజా మినాహాజోద్దీన్, ఫసియుద్దీన్ నవాబ్, అలీముల్లా ఖురేషి, రజియుల్లా ఖురేషీల తీరు సరికాదని, విద్యా సంస్థను ఇబ్బందులు పెట్టొద్దని చెప్పిన అంశంపై, 850మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాసటగా నిలిచిన ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పై, సున్నీ మర్కజీ మిలాద్ కమిటీ అధ్యక్షుడు హాఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసుఫ్ పై, పనిగట్టుకుని మిన్హాజోద్దీన్, అలీముల్లా ఖురేషి, మరికొందరు సోషల్ మీడియాలో గత కొన్ని రోజులుగా అసత్యాలతో విష ప్రచారం చేస్తున్నారని, వీటిని కరీంనగర్ ప్రజలు నమ్మవద్దని, ఎంఐఎంను ఒడిస్తామని, రాజకీయ ప్రత్యర్థుల వలె మారి, అసభ్యకరంగా దిగజారుడు వీడియోలను పోస్ట్ చేస్తున్నారని, వీరి తీరును సభ్య సమాజం ఖండించాలని హుదా స్కూల్ సెక్రటరీ అబ్దుల్ రబ్ ముజాహిద్ లతీఫ్ అబ్దుల్, స్కూల్ బిల్డింగ్ యావత్తు ఆస్తి అసలు యజమాని అబ్దుల్ రజాక్ అసలు వారసుడు అబ్దుల్ ముఖీత్ లు వెల్లడించారు. మంగళవారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ముజాహిద్ లతీఫ్ మాట్లాడుతూ,..మిన్హాజుద్దీన్, ఖురేషీల గుండాగిరికి వ్యతిరేకంగా, బాధితులకు మద్దతుగా మాత్రమే గులాం అహ్మద్ వ్యవహరించారని, ఇందులో అతడి స్వార్థం ఏమి లేదన్నారు. ఖాజా మినహాజోద్దీన్, అలీముల్లా ఖురేషి కి సంబంధించిన కుటుంబ సభ్యులు తమపై జులుం, దౌర్జన్యం చేసిన అంశంలో ఎంఐఎం పార్టీ అధినేత హైదరాబాద్ ఎంపీ బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీని తాము హైదరాబాద్ వెళ్లి కలవడం జరిగిందని, ఈఅంశంలో ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తమను పోలీసు డిజిపి వద్దకు తీసుకెళ్లి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారన్నారు. ఈనేపథ్యంలో కరీంనగర్ ఎంఐఎం పార్టీకి బాధ్యుడిగా ఉన్నటువంటి గులాం అహ్మద్ హుస్సేన్ ను హుదా స్కూల్ కు సంబంధించిన అంశంలో బాధితులకు మద్దతుగా ఉండమని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, ఓవైసీ ఆదేశాల మేరకు గులాం అహ్మద్ హుస్సేన్ తమకు సాయం చేశారని పేర్కొన్నారు. ఓవైసీ సాయంతో, గులాం అహ్మద్ హుస్సేన్ కృషితో తమ స్కూలు ఇబ్బందులు తొలగిపోయాయని, లేకుంటే 850 మంది విద్యార్థుల భవిష్యత్తు రోడ్డున పడేవారన్నారు. ఇది చూసి ఓర్వలేక ఖాజా మినహజుద్దీన్, అలీముల్లా ఖురేషి తో పాటు మరికొందరు కలిసి కుట్రతో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ (ఏఐ) ద్వారా గులాం అహ్మద్ హుస్సేన్ పై అతని స్నేహితుడైన హాఫీజ్ యూసఫ్ పై అసభ్యకరమైన వీడియోలను సోషల్ మీడియాలో అసత్యాలతో పోస్టులు చేసి విష ప్రచారానికి తెర లేపడం జరిగిందన్నారు. హుదా స్కూల్ అధ్యక్షుడు అహ్మద్ అబ్దుల్ అజీమ్, స్కూల్ వైస్ చైర్మన్ ఖలీద్ లతీఫ్, అబ్దుల్ రజాఖ్ సోదరుడి కుమారులు ఎంఏ లతీఫ్, షెహబాజ్ మొయిజ్, హబీబ్ శానావాజ్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా సరోతంరెడ్డిని గెలిపించండి

## ఎంపి ఈటెల పిలుపు ఎమ్మెల్సీగా సరోతంరెడ్డి ని గెలిపించండి : ఎంపి ఈటెల పిలుపు



**నర్సంపేట, ఫిబ్రవరి 18(నినాదం):**
నల్గొండ- వరంగల్- ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీగా బిజెపి బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి కి మీ అమూల్యమైన ఓటు మొదటి (1) ప్రాధాన్యత కి వేసి గెలిపించాలని మల్కాజ్గిరి ఎంపి ఈటెల రాజేందర్ తెలిపారు.నర్సంపేట లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచా రంలో భాగంగా పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ మంగళ వారం పాల్గొని ఉపాధ్యాయ ఓటర్లను కలిసి ఓటుని అభ్యర్థించడం జరిగింది.అనంతరం ఈటెల మాట్లాడుతూ పులి సరోత్తం రెడ్డి గ ప్రభుత్వ ఉపాధ్యాయునిగా మూడున్నర దశాబ్దాలకు పైగా అనుభవమున్న వారని, ఆది నుండి ఉపాధ్యాయుల సమస్యల గురించి గళం ఎత్తుతూనే ఉన్నారన్నారు.జిఓ 317 వలన ఉపాధ్యా యులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పోరాడారన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉండి, ఉపాధ్యాయుల సమస్యలను అర్థం చేసుకొని, సమస్యల పరిష్కారానికై పోరాడిన వారిలో సరోత్తం రెడ్డి ముఖ్యులని అన్నారు.ఓటర్ల వారి అభిప్రాయ సలహాలు తీసుకొని మొదటి ఓటు బిజెపికి వేయాలని ప్రతి ఒక్క ఓటర్లకు విన్నవించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్, ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, పరకాల కాంటెస్ట్ అభ్యర్థి కాళీ ప్రసాద్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు,గుగులోత్ స్వరూప, బైరి మురలీకృష్ణ మల్లాడి తిరుపతిరెడ్డి, రాంబాబు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# కంఠమేశ్వరునికి బోనాల పండుగకు హాజరైన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, ఫిబ్రవరి 18(నినాదం ):**
నర్సంపేట మండలం ముతోజిపేట గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ కంఠమేశ్వరుని బోనాల పండుగకు నిర్వహించడం జరిగింది. ఈ బోనాల పండుగకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాదవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముతోజిపేట గౌడ సంగం బొట్టు పెద్ద మనిషి వేముల చిన సాంబయ్య గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు మండ కుమార్, గౌడ సంఘం ఉపాధ్యక్షులు దూపటి మల్లయ్య గౌడ్ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి సోమవారం ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ గౌడ్, టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్,మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ , మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్,కార్యదర్శి పోశాల రాంబాబు గౌడ్, ,దూపటి సుదర్శన్ గౌడ్,కోశాధికారి తాళ్లపెల్లి రవీందర్ గౌడ్ విగ్రహా ల దాత మండ రాజు గౌడ్, దూపటి కనుకయ్య గౌడ్,బూర సుమన్ గౌడ్, గాదెగోని శ్రీనివాస్ గౌడ్, మండ మహేందర్ గౌడ్, తాళ్ల పెల్లి విజేందర్ గౌడ్,దూపటి చేరాలు గౌడ్, దూపటి ఆనంద్ గౌడ్,సుదర్శన్ గౌడ్,గాంధీ గౌడ్, బుచ్చిరాములు గౌడ్, వెంకటేవర్లు గౌడ్, దూపటి కిరణ్ గౌడ్, దూపటి నవీన్ గౌడ్, దూపటి కర్ణాకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు బానోత్ లక్ష్మన్ నాయక్, బైరి మురళి, గజ్జి రాజు,తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ కులం గురించి అడిగే హక్కు బీజేపి నాయకులకు లేదు

## మాజి యంపీ, సీనియర్ కాంగ్రెస్ లీడర్, ధరావత్ రవీంద్ర నాయక్

**మహేశ్వరం, ఫిబ్రవరి 18 (నినాదం న్యూస్):** భారత దేశ చరిత్ర, స్వాతంత్ర్య సంగ్రామం, నెహ్రూ కుటుంబం చేసిన త్యాగం గురించి తెలియని మూరు?లు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కులం,మతం గురించి అడిగే ముందు వారి ఆవ్కాత్ (స్థానం) ఏంటో తెలుసుకొని మాట్లాడాలని మాజీ ఎంపీ మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ ధరావత్ రవీంద్ర నాయక్ హెచ్చరించారు. మంగళవారం హైదరాబాద్ యాకుత్ పురా నియోజకవర్గం సైదాబాద్ డివిజన్ పరిధిలోని భారత్ గోర్ బంజారా సేవ సమితి కార్యాలయంలో మాట్లాడారు. రాహుల్ గాంధీ కులం భారత్ కులం రాహుల్ గాంధీ కులం సర్వదర్మ సమానత్వ కులం రాహుల్ గాంధీ కులం దేశ స్వాతంత్ర్య సాధనకు తమకున్న యావత్ ఆస్తులను అంకితం చేసిన కులం అన్నారు. రాహుల్ గాంధీ కులం దేశ సమగ్రతకు ప్రాణాలను సైతం త్యాగం చేసిన కులం నెహ్రూ గాంధీ కుటుంబ వ్యతిరేకులు ముఖ్యంగా కొందరు బీజేపి నాయకులు పనికి మాలిన మాటలు మాట్లాడుతూ ప్రతిచిన్న విషయాన్ని కొండంతలు చేసి ఇందిరాగాంధీ పై ద్వేషంతో రాహుల్ గాంధీని దూషించడం అలవా టైందన్నారు. భూసంస్కరణలు, బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దు, వెట్టి చాకిరి నిర్మూలన, అస్పృశ్యత నిర్మూలన , లాంటి ఎన్నో మహత్తర కార్యక్రమాలు చేపట్టి పేదల పాలిట అమ్మా గా పేరుగాంచిన ఇందిరా గాంధీ మనవడే రాహుల్ గాంధీ నేటి యువతరానికి, ఎస్సీ, ఎస్టీ, బి సి లకు వారి వారి జనాభా ప్రకారం హక్కులు కల్పించాలనే గొప్ప ఉద్దేశ్యంతో కులగణన చేయాలని ఉద్యమిస్తున్న మహానాయకుడు,లోకసభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. బీజేపీ నాయకుల్లారా మీకు దమ్ము ధైర్యముంటే



కూలగణనను మీరు సమర్ధిస్తారా లేదా, నేటికి అభివృద్ధికి నోచుకోని అన్ని కులాల వారికి సమాన హక్కులు కల్పించడానికి బీజేపి పార్టీ ముఖ్యంగా ప్రధాని మోడీ గారు సిద్ధమా హెచ్చరించారు.

# రాణి రుద్రమ రెడ్డి,రాణా ప్రతాప్ రెడ్డిని పరామర్శించిన ఈటల రాజేందర్



**నర్సంపేట, ఫిబ్రవరి 18(నినాదం):**
రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ రెడ్డి,వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ మంగళవారం పరామర్శించడం జరిగింది.రాణి రుద్రమ, ప్రతాపరెడ్డి ల మాతృమూర్తి జయశ్రీ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిన ఎంపీ రాజేందర్ నర్సంపేట లోని ఆమె స్వగృహం లో ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం కీశే. జయశ్రీ కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాం నాయక్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కొండేటి శ్రీ దర్, కాళీ ప్రసాద్, తిరుపతి రెడ్డి, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండల నాయకులు పాల్గొన్నారు.

### పత్తిపల్లిలో ఘనంగా

# సేవాలాల్ జయంతి ఉత్సవాలు



**ములుగు ప్రతినిధి, (నినాదం):**
ములుగు మండలం పత్తిపల్లి గ్రామంలో సేవాలాల్ గోరుమాటి మళావ్ ఆధ్వర్యంలో సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలలో బాగంగా మహా భోగ్ భండారో, మహా అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పూజారి బాల బ్రహ్మచారి కిషన్ మహారాజ్ మహభోగ్ నిర్వహించి సేవాలాల్ మహారాజ్ విశిష్టతను గోర్ జాతికి చేసిన సేవలను వివరిస్తూ సేవాలాల్ మహారాజ్ మార్గాన్ని అనుసరిస్తూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని అన్నారు. ఈ ఉత్సవాల్లో హజరైన జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ మాట్లాడుతూ సేవాలాల్ మాహరాజ్ గొప్పతనాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని, సేవాలాల్ మహారాజ్ జయంతిని గ్రామంలో నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు. సేవాలాల్ మహారాజ్ గుడిని నిర్మిండానికి మంత్రి సీతక్కతో మాట్లాడి మంజూరీ చేయిస్తానని అన్నారు. ఈ మహభోగ్ భండారో కార్యక్రమంలో గోర్ సిక్వాడి సేనలు పోరికా రాజ్ కుమార్ , రాహుల్, హరిలాల్, బాబు రవివర్మ గ్రామ పెద్దలు పోరిక నందా నాయక్, పోరిక భీమ నాయక్, హట్కర్ హేమ్లాల్, ధరవత్ సారయ్య, ప్రతాప్ సింగ్ ఇస్లావత్ బద్రు , పోరిక భద్రు మూడ్ పుష్ప, యువకులు పోరిక రాజ్ కుమార్, రవీందర్, ప్రవీణ్ కుమార్, రాజేందర్, రాజేష్, రాకేష్, జితేందర్, బాబురాం, అఖిల్, శివ, డీజే సురేష్, రాజేందర్, నరేష్ రాజు, రవి, బబ్లూ, ఝురాతో పాటు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యల పరిష్కారం...

# పంచాయితీ రాజ్ లక్ష్యం

భారత దేశంలోని అతి ప్రాచీన వ్యవస్థ పంచాయతీరాజ్ వ్యవస్థ. గ్రామస్థాయిలో అమల్లో ఉండే అతి ప్రాచీన పాలనా వ్యవస్థే పంచాయతీ. ఇదే స్థానిక స్వపరిపాలనా సంస్థలవ్యవస్థ. ప్రాచీన కాలంలో పనిచేస్తున్న గ్రామ పాలనా వ్యవస్థ నాటి సాంఘిక పరిస్థితుల కనుగు ణంగా గ్రామ వృత్తి పనివారల ప్రతినిధులతో పనిచేయగా, బ్రిటిష్ పాలన కాలంలో గవర్నర్ జనరల్ రిప్పన్ ప్రోత్సాహంతో స్థానిక స్వ పరిపాలనా సంస్థలు రూపు దిద్దుకున్నాయి. 1919, 1935 భారత ప్రభుత్వ చట్టాలు కొంత వీటికి బలం చేకూర్చాయి. భారత దేశంలో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను ప్రారంభించిన తొలి రాష్ట్రం రాజస్థాన్ కాగా, 1959 నవంబరు 1న, ఆంధ్ర ప్రదేశ్ లో దేశంలోనే రెండవదిగా, మహబూబ్ నగర్ జిల్లా, షాద్‌నగర్లో ప్రారంభమైంది. గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ, బ్లాకు స్థాయిలో పంచాయతి సమితి, జిల్లా స్థాయి లో జిల్లా పరిషత్ ఏర్పడింది. 1986లో బ్లాకు స్థాయి వ్యవస్థని మండల పరిషత్ గా మార్చారు. కేంద్ర ప్రభుత్వ చొరవతో ప్రయోగా త్మక ప్రాతిపదికగా, సమాజ వికాసా భివృద్ధి కార్యక్రమం (కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్) 1952లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ద్వారా దేశంలో బాగా వెనుక బడిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, రవాణా సౌకర్యాలు, కుటీర పరిశ్రమలు అనే ఐదు రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారు. 1953లో ఈ పథకాన్నే జాతీయ విస్తరణ సేవా పథకం (నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ స్కీమ్) గా దేశ మంతటా అమలు చేశారు. ఈ కార్యక్రమాల ప్రభావాన్ని అంచనా వేయడానికి బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన నిపుణుల కమిటీ ని 1956లో నియమించా రు. ఈ కమిటీ తన నివేదికను 1957లో సమర్పించింది. ఈ కమిటీ సిఫారసులే పంచాయతీరాజ్ వ్యవస్థ (ప్రజాస్వామ్య వికేంద్రీకరణ) ఏర్పాటుకు మూలాధారం అయినాయి. బల్వంతరాయ్ మెహతా (1900 ఫిబ్రవరి 19 – 1965 సెప్టెంబరు 19) స్వాతంత్ర్య సమర యోధుడు, సామాజిక కార్యకర్త, పంచాయితీ రాజ్ నూతన వ్యవస్థ మార్గదర్శకుడు. ఆయన బర్డోలి సత్యాగ్రహ భాగస్వామి. గుజరాత్ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా పనిచేశాడు. స్వయం పాలన కోసం ప్రజల పోరాటం ఆయన జీవితా శయం. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ సంబంధంగా... "బల్వంతరాయ్ మెహతా కమిటీ" సిఫార్సులు దేశంలో అమలు పరచబడి, ప్రాచుర్యం పొందిన పంచాయితీ రాజ్ అనే విప్లవాత్మక కార్యక్రమంతో మెహతా గుర్తింపు పొందాడు. స్వాతంత్ర్యం తరువాత మెహతా భారతదేశ లోక్‌సభకు పార్లమెంటు సభ్యునిగా రెండుసార్లు ఎన్నికయ్యా డు. పార్లమెంట్ అంచనా కమిటీ అధ్యక్షుడుగా ఉన్నాడు. ప్రణాళిక ప్రాజెక్ట్స్ కమిటీ అధ్యక్షుడుగా రాష్ట్రాలలో మూడు అంచెల వ్యవస్థ స్థాపన కోసం మెరుగైన విధానానికి అద్భుతమైన నివేదికను సిద్ధం చేశాడు. తద్వారా భారత దేశపు పంచాయితీ రాజ్ ఫాదర్‌గా ప్రశంసించ బడ్డాడు. 1952, అక్టోబరు 2న ప్రవేశ పెట్టిన సమాజ అభివృద్ధి కారక్రమం ప్రాతి పదికగా, జాతీయాభివృద్ధి మండలి 1957, జనవరి, 16న బల్వంత్ రాయ్ గోపాల్ మెహతా అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 1953, అక్టోబరు 2న ప్రవేశ పెట్టిన జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం పథకాలు ఎంతవరకు విజయవంతం అయినాయో సమీ క్షించి, గ్రామ పరిపాలనలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడానికి అవసరమయ్యే సంస్థాగత ఏర్పాటును సిఫార్సు చేసింది. బల్వంతరాయ్ మెహతా కమిటీ ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ప్రజల భాగస్వామ్యం అనే అంశాలతో 3 – అంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ ను సిఫారసు చేస్తూ, తన నివేదిక ను 1957, నవంబరు 24న జాతీ యాభివృద్ధి మండలికి సమర్పించిం ది. కమిటీ నివేదికను జాతీయా భివృద్ధి మండలి 1958, జనవరిలో ఆమోదించింది. ఈ నివేదికలోని అంశాల అమలు వివిధ రాష్ట్రాలు పంచాయతీరాజ్ సంస్థఏర్పాటుకు ప్రయత్నించాయి. భారత దేశంలో 1959 అక్టోబరు 2న రాజస్థాన్‌లోని నాగూర్ జిల్లాలో పంచాయతీరాజ్ వ్యవస్థను లాంచ నంగా ప్రారంభించారు. రాజస్థాన్ రాష్ట్రంలో, నాగోర్ జిల్లాలోని, సికార్ అనే ప్రాంతంలో ఈ విధానా న్ని ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ప్రారంభిస్తూ చేసిన వ్యాఖ్యానం..."నేడు ప్రారంభమవుతున్న స్థానిక స్వపరిపాలనా సంస్థలు భారత ప్రజాస్వామ్యానికి ప్రాతిపదికగా పనిచేస్తూ జాతి నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ, భవిష్యత్ నాయకత్వానికి పాఠశాలలుగా తోడ్పడతాయి". మూడు అంచెల విధానాన్ని ప్రారంభించిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. 1959, నవంబరు 1న ఆంధ్రప్రదేశ్లోని రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ వద్ద నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నెహ్రూ ప్రారంభించారు. బల్వంతరాయ్ మెహతా కమిటీ చేసిన ముఖ్యమైన సిఫార్సులు... దేశంలో 3 అంచెల పంచాయతీ రాజ్ విధానం ఏర్పాటు చేయాలి.

# అంగ రంగ వైభవంగా శ్రీశైల బ్రహ్మోత్సవాలు



తెలుగు నేలపై కొలువైన దివ్యక్షేత్రం శ్రీశైలం. జ్యోతిర్లింగం, శక్తి పీఠం ఒకే గిరి శృంగం మీద వెలసిన పరమ పవిత్ర స్థలంగా భాసిల్లుతున్న క్షేత్రం. పన్నెండు జ్యోతిర్లింగాలలో రెండవది, శ్రీభ్రమరాంబా దేవికి నెలవైన శక్తిపీఠం. శైవక్షేత్రాల్లో తలమానికం. మల్లికార్జున మహాలింగ చక్రవర్తి కొలువై ఉండి, సకల లోకారాధ్యంగా, త్రైలోక్య పూజితంగా విరాజిల్లు తున్నది. సంకల్ప, పూజా సందర్భాలలో శ్రీశైలానికి ఏ దిగ్భాగంలో ఉన్నామో భగవంతునికి తెలియ చేసుకునే సాంప్రదాయాన్ని బట్టి క్షేత్ర ప్రాధాన్యత స్పష్టం అవుతున్నది.పురాణాల్లో వర్ణితమైనఎనిమిది శృంగాలతో, నలభై నాలుగు నదులు, అరవై కోట్ల తీర్థరాజాలు, పరాశర, భరద్వాజాది మహర్షుల తపోవన సీమలతో, చంద్ర, సూర్య కుండాది పుష్కరిణులతో, లతలు, వృక్ష సంతతులు, అనేక లింగాలు, అద్భుత ఔషధాలు కలిగి శ్రీశైల మల్లన్న దేవుని సన్నిధికి చేర్చే దారి అత్యంత ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. బ్రహ్మగిరి, విష్ణుగిరి, రుద్రగిరి అనే మూడు పర్వతాలకు పాదాభివందనం చేస్తూ వేదఘోషను ప్రతిధ్వ నింప చేస్తూ, పాతాళగంగ నామాంకిత అయిన కృష్ణవేణీ నది ఈ ప్రదేశంలో ఉత్తర వాహినిగా ప్రవహిస్తున్నది. అష్టాదశ పురాణాల్లోనూ భారత రామాయణాది ఇతిహాసా ల్లోనూ శ్రీశైల వైభవం వర్ణించ బడింది. కృతయుగంలో హిరణ్య కశిపుడు శ్రీశైలాన్ని తన పూజా మందిరంగా చేసుకొన్నాడు. పురాణాల ప్రకారం సీతారాములు ప్రతిష్ఠించిన సహస్ర లింగాలు, పాండవులు భక్తితో స్థాపించిన సద్యోజాత లింగం, పంచపాండవ లింగాలు పూజార్హత కలిగి అలరారు తున్నాయి. సంస్కృత, ఆంధ్ర, కన్నడ, మరాఠీ గ్రంథాల్లో ఈ క్షేత్రాన్ని గురించిన వర్ణనలున్నాయి. పలు భాషల కవులు క్షేత్ర ప్రాధాన్యతను అభివర్ణించారు. స్కాంద పురాణంలోని శ్రీశైల ఖండం, ఈ క్షేత్ర మహత్తును వివరిస్తోంది. ఈ క్షేత్ర ప్రశాంతతకు ముగ్ధులైన ఆది శంకరులు కొంత కాలం ఇక్కడ తపస్సు చేసి, శివానంద లహరిని రచించి, మల్లి కార్జునుడికి సమర్పించి, భ్రమరాంబ సన్నిధిలో శ్రీ చక్రాన్ని ప్రతిష్ఠించారు. దత్తావతార పరంపరలో భక్తుల పూజలందుకొనే నృసింహ సరస్వతీ స్వామి శ్రీశైల మహత్యాన్ని వివరి స్తూ తన పాదుకల్ని పట్టుకొన్న తంతుడు అనే భక్తుడికి ఈ క్షేత్ర దర్శన భాగ్యాన్ని కలిగించినట్లు గురుచరిత్ర చెబుతోంది. నృసింహ సరస్వతి స్వామి ఇప్పటికీ కదళీవనంలో గుప్తరూపంలో ఉన్నట్లు దత్తాత్రేయ భక్తులు విశ్వసిస్తారు. శ్రీశైల క్షేత్రాన్ని దర్శించి ఇక్కడి మఠాలలో ఉన్న సాధకులు, యోగుల వసతి కోసం క్రీస్తుపూర్వం నుంచి అనేక రాజవంశాలు ఎన్నో దానాలను గావించి నట్లు శిలాశాసనాలు, చారిత్రక ఆధారాలు ఉన్నాయి. ఇక్ష్వాకులు, శాతవాహనులు, విష్ణుకుండినులు, పల్లవులు, రాష్ట్ర కూటులు, చాళుక్యులు, కాకతీయులు, రెడ్డిరాజులు, విజయనగర సామ్రాజ్యాధీశులు, భ్రమరాంబికా సమేతులైన మల్లికార్జునుణ్ణి దర్శించి భక్తుల సౌకర్యాలకు ఎన్నో ఏర్పాట్లు, అశేష వస్తుసంపదలు సమర్పించారు. శ్రీశైలంలో పంచ మఠాలు ప్రాచీన మైనవి. మొదటిదైన ఘంటామఠం – శ్రీశైల ఆలయానికి వాయువ్య దిశగా ఉంది. శివ సాధకుడైన ఘంటాకర్ణ సిద్దేశ్వరుడు తన శిష్యులతో కలిసి దీనిని ఏర్పాటు చేశారు. రెండోదైన విభూతి మఠం, శ్రీకృష్ణ దేవరాయల కాలపు వీరశైవుడైన శాంతి మల్లయ్య అనే వ్యక్తి పేరు మీదుగా ఏర్పడినట్లు పరిశోధనలు వివరిస్తున్నాయి. మూడోదైన రుద్రాక్ష మఠాన్ని మల్లి శంకరస్వామి అనే భక్తుడు నిర్మించాడని తెలుస్తోం ది. ఇక్కడికి వచ్చే భక్తులకు అతడు రుద్రాక్షలను పంచిపెడు తుండేవాడని స్థానికులు చెబుతుంటారు. నాలుగోదైన సారంగ మఠాన్ని సారంగేశ్వరముని నిర్మించాడని చరిత్ర చెబుతోంది. దీనికి సంబంధించిన లిఖిత ఆధారంగా క్రీ.శ.1585 నాటి శాసనం మఠంలో లభ్యమైంది. అయిదోదైన నంది మఠంలో నందికేశ్వరుడు అనే యోగి సుదీర్ఘకాలం జీవించాడు. ఇది ఘంటా మఠానికి వైపు ఉండేది. ఇవే కాకుండా శ్రీశైలంలో పలు మఠాలు ఉండేవి. వాటిలో వీరశైవ సిద్ధాంత భిక్షావృత్తి మఠం ప్రసిద్ధమైంది. క్రీ.శ. 1518లో దీనిని సిద్ధ భిక్షావృత్తి భార్య, శిష్యుడు పర్వతయ్యలు ఏర్పాటు చేసినట్టుగా తెలుస్తోంది. దీనికి చాలాకాలం ముందే 3వ కుళోత్తుంగ చోళుడు ఒక మఠాన్ని క్రీ.శ. 1178–1216 మధ్య కాలంలో ఏర్పాటు చేసినట్టుగా చరిత్ర చెబుతోంది. వటసిద్ధి మఠం, చంద్రమఠం, కమరీ మఠం అనే మఠాలు భక్తులకు అన్నవసతి ఏర్పాటు చేసినట్టుగా తెలుస్తోంది. ఇంకా అనేక మఠాలు పదహారో శతాబ్దికి పూర్వం నుంచే ఇక్కడ ఉన్నాయి. ఇంతటి ప్రాధాన్యత సంతరించుకున్న శ్రీశైల క్షేత్రంలో ఫిబ్రవరి 19 తేదీ నుండి నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా 19న ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అధికారులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. 23న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శ్రీశైలం క్షేత్రానికి రానున్నారు. మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వామి, అమ్మవార్లకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున సీఎం పట్టువస్త్రాలు అందజేస్తారు. 26వ తేదీన మహా శివరాత్రి ప్రత్యేక పూజా కార్యక్రమాలు. ప్రభోత్సవం, నంది వాహన సేవ. లింగోద్భవ కాలంలో మహారుద్రాభిషేకం, కళ్యాణోత్సవం నిర్వహించ నున్నారు. ఈ ఉత్సవాల్లో స్వామి వారు వివిధ వాహనాలను అధిరోహించి, తిరు వీధుల్లో ఊరేగుతూ భక్తులకు అనుగ్రహం కలిగిస్తారు. ప్రత్యేకించి మహాశివరాత్రి నాడు స్వామి వారికి ప్రభోత్సవం, నందివాహన సేవలతో పాటు అనేక విశేష కార్యక్రమాలను నిర్వహిస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీ కారణంగా స్వామి వారి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతి ఉంటుంది. జ్యోతిర్ముడి కలిగిన శివ స్వాములకు మాత్రమే నిర్దిష్ట వేళల్లో ఉచిత స్పర్శ దర్శనానికి అవకాశం ఉంటుంది.

# ఆలయ నిర్మాణానికి 1,70, 678 రూపాయల విరాళం



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 18 (నినాదం న్యూస్,)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మధురనగర్ కాలనీలో నూతనంగా నిర్వహిస్తున్న అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ రూ.50,000/– విరాళం అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులకు చెక్ రూపంలో అందజేశారు. బాచుపల్లి మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి రూ.45,678/– ను అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి తన వంతుగా ఆర్థిక సాయం అందజేశారు. బాచుపల్లి సీనియర్ నాయకులు కోలన్ కృష్ణ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఎలక్టెడ్ మెంబెర్ రూ.25వేల రూపాయలను అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేశారు. నిజాంపేట్ (అక్షయ కన్స్ట్రక్షన్) శ్రీనివాస్ రావు రూ.50,000/– ను అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు జి. విష్ణువర్ధన్ రావు,సిహెచ్ లింగయ్య, రామ లక్ష్మారెడ్డి, వరికుప్పల దశరథ్, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కు దాతలందరూ స్వయంగా కలిసి అందజేశారు.